పత్రికాప్రకటన                                        కాకినాడ, మార్చి 8, 2018.

సమాజంలో మహిళలు గౌరవించబడాలి.

కుటుంబంలో మహిళలు ఐక్యత కలిగి ఉండాలి.

— కలెక్టర్ కార్తికేయ మిశ్రా.

జనాభాలో సగభాగం ఉండి సమాజ, కుటుంబ వికాశం కోసం పాటు పడుతున్న మహిళలను సమాజంలో నిత్యం గౌరవించబడాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు.

గురువారంనాడు జేఎన్‌టియు ఆడిటోరియంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హక్కుల సాధన, సమానత్వం కొరకు మహిళలందరూ ఏకంగా కూడి రావాలని పిలుపునిచ్చారు. ప్రతీ తల్లి తమ బిడ్డల ఉన్నతికి కృషి చేస్తుందని, ఆమెను ఎల్లప్పుడు ప్రేమించి ఆదరించినప్పుడే సార్ధకత ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లి అహర్నిశలు శ్రమించి వారి విజయానికి తోడ్పాటునందిస్తుందని ఆమెను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదన్నారు. జన్మనిచ్చిన తల్లికి రుణపడి ఉండాలని ఆమెను ఎప్పుడూ గౌరవించాలని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేవలం మహిళా దినోత్సవం రోజునే కాకుండా మహిళలను అన్ని వేళలా గౌరవించినప్పుడే సమసమాజం ఏర్పడుతుందన్నారు. మహిళల మధ్య విభేదాలు ఉండకూడదని, ఒకర్ని ఒకరు ప్రోత్సహించాలని అప్పుడే సమసమాజం వస్తుందన్నారు. కుటుంబంలో మహిళల మధ్య సఖ్యత ఉండాలని ఒకరి మీద ఒకరికి రాగ ద్వేషాలు ఉండకూడదని చెప్పారు. మిగిలిన శాఖల్లో యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ పధకాలు అర్హులైన వారికే అందాలని ఒకరి పేరు చెప్పి ఇంకొకరు వాడకూడదన్నారు. ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్లు వారికే రిజర్వేషన్స్ పక్కాగా అమలు చేయాలన్నారు. ఓటర్లు తమ హక్కులను సద్వినియోగం చేసుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలని, భారత రాజ్యాంగం మహిళలకు కేటాయించిన రిజర్వేషన్‌ను ఉపయోగించుకోవాలని చెప్పారు. సర్పంచ్, మేయర్, మంత్రిగా మహిళలను ఎన్నిక చేస్తున్నామా లేదా అని ఆలోచించాలని, నిజమైన సంస్కరణ రావాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఎస్‌పి, డిఎస్‌పి, ఎఎస్‌పి, డిఆర్‌ఓ, మున్సిపల్ కమీషనర్, మేయర్ వీరందరూ మహిళలేనని ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని , వారి హక్కులను మనమే కాపాడాలన్నారు. కొన్ని ప్రాంతాలలో మహిళలు పని చేసే చోట లింగ వివక్షత ఉంటుందని, వారు ఉన్నత విద్యనభ్యసించి ఆ స్థానాలు సంపాదించుకొన్నారని తెలిపారు. ఆడ పిల్లలను చదువులో వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ప్రభుత్వ పధకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలు సంపాదించుకోవచ్చన్నారు. ప్రతీ మహిళ వారి పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ మహిళలు ఐక్యత కలిగి ఇతరులకు రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. ప్రతి మహిళ తల్లి, చెల్లి, భార్యగా అందరికి సేవలు అందజేసి కుటుంబ ఉన్నతికి కృషి చేస్తుందని ఆమెను గౌరవించాలని చెప్పారు మన ఆడ పిల్లను ఎంత జాగ్రత్తగా పెంచుతున్నామో , మగ పిల్లలకు ఇతర ఆడ పిల్లలను గౌరవించడం నేర్పించాలన్నారు. మహిళాశిశు అభివృద్ధి సంస్థ ప్రోజెక్ట్ డైరెక్టరుసభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళా దినోత్సవం యొక్క ఆధిక్యతను వివరించారు. బలహీనంగా ఉన్న పిల్లలను తమ శాఖ ద్వారా గుర్తించి మంచి పౌష్టకాహారం అందజేస్తున్నామని చెప్పారు. రక్తహీనత ఉన్న పిల్లలకు ఆకుకూరలు , గ్రుడ్లు తో పాటు ఐరన్ మాత్రలు అందజేస్తున్నామని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం, గర్భిణీలను ప్రసవం అయ్యే వరకు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో మందులు, టీకాలు, ప్రసవంనకు ఆసుపత్రిలో చేర్పించడం చేస్తున్నామన్నారు. భార్యభర్తలు తగాదాలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించడం కొన్ని తగాదాల్లో కోర్టును ఆశ్రయించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు మగవారితో పాటు సమానంగా ఉంటున్నారని తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కలెక్టరు తదితరులు గావించి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కలెక్టరు సమాచార శాఖ ఎపిఆర్‌ఓ కె.సరస్వతి, సిస్టర్ మేరీ ఆరోగ్య, సురక్షితా హోం, రావులపాలెం , పెంకి సుజాత, సర్పంచ్ గదరాడ, బి.సుబ్బాయమ్మ, (పారా) , టి. రామలక్ష్మి, స్టేట్ రిసోర్స్ పర్సన్, బి.లలిత చైతన్య, స్టేట్ రిసోర్స్ పర్సన్, డా.సుశీల, రంగరాయ మెడికల్ కాలేజి, పి.సత్యవాణి, స్టేట్ రిసోర్స్ పర్సన్, యస్.వి.పద్మావతి, స్టేట్ రిసోర్స్ పర్సన్ లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్ ఎస్.అచ్చుతాపురం సత్యవతి చేసిన కూచిపూడి నృత్యం ఆహుతులను అలరించాయి. వివిధ పాఠశాలల విద్యార్ధులకు నిర్వహించినపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. మహిళా శిశు సంక్షేమ శాఖ చే 150 మహిళలను సామాజిక కార్యకర్తలు వివిధ శాఖలలో విశిష్ట సేవలు అ ందజేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జి.రాజకుమారి, బిసి కార్పొరేషన్ ఇడి ఎం.జ్యోతి, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఇ.వసంతలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, సమాచార శాఖ డిడి ఎం.ఫ్రాన్సిస్,, ఐసిడిఎస్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )